క్లుప్తంగా

వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నాగమణి

నల్లగొండ: కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నల్లగొండ పట్టణానికి చెందిన కందిమళ్ల నాగమణిరెడ్డి నియమితులయ్యారు. శుక్రవారం ఆమెకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి నియామక పత్రం అందజేశారు.

పురస్కారం అందుకున్న శివలీల



పురస్కారం అందజేస్తున్న చైర్మన్ చక్రవర్తి, హీరో సుమన్

కనగల్ : మండల కేంద్రానికి శివలీల ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు కంబాల శివలీల హానరరీ డాక్టరేట్ అవార్డుతోపాటు పద్మ ప్రతిభ పురస్కారం అందుకున్నారు. శుక్రవారం హైదరాబాద్‌లో మనం ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ చక్రవర్తి, సినీ హీరో సుమన్ ఆమెకు పురస్కారం అందజేశారు.

విద్యార్థులు చెడు వ్యసనాల బారిన పడొద్దు



మాట్లాడుతున్న సీఐ రాజశేఖర్‌రెడ్డి

నల్లగొండ: విద్యార్థులు చెడు వ్యసనాల బారిన పడొద్దని వన్‌టౌన్ సీఐ ఏమిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నల్లగొండ పట్టణంలోని శ్రీచైతన్య హైస్కూల్‌లో డ్రగ్స్, మాదకద్రవ్యాల వినియోగం వల్ల జరిగే అనర్థాలపై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పాఠశాల డైరెక్టర్లు చిలువేరు యాదయ్య, యాస శ్రీనివాస్‌రెడ్డి, త్రిమూర్తి, కుక్కపల్లి నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

నేటి నుంచి శిక్షణ తరగతులు

చిట్యాల : ఎస్ఎఫ్ఐ జిల్లాస్థాయి రాజకీయ శిక్షణ తరగతులు ఈ నెల 13,14, 15 తేదీల్లో నకిరేకల్‌లో జరుగుతాయని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి జిట్ట సురేష్ తెలిపారు. శిక్షణ తరగతుల కరపత్రాన్ని శుక్రవారం చిట్యాలలో ఆవిష్కరించి మాట్లాడారు.

కొనసాగుతున్న సర్వే

చండూరు(గట్టుప్పల్) : కౌలు రైతులకు సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అనే విషయమై గట్టుప్పల్ మండల పరిధిలోని వెలమకన్నె గ్రామంలో రైతు సంఘం నాయకులు శుక్రవారం సర్వే కొనసాగించారు. కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు బండ శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ నాయకుడి మృతికి సంతాపం

మునుగోడు: సింగారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నిమ్మల లింగయ్య గురువారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా శుక్రవారం ఆ గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు. లింగయ్య మృతదేహాన్ని పలువురు కాంగ్రెస్ నాయకులు సందర్శించి కాంగ్రెస్ పార్టీ జెండా కప్పి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ నాయకుడు వట్టికోటి శేఖర్ బాధిత కుటుంబానికి రూ.ఐదువేల ఆర్థిక సహాయం అందచేశారు. మాజీ ఎంపీపీ పోలగోని సత్యం గౌడ్, నన్నూరి విష్ణువర్ధన్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాల్వాయి చెన్నారెడ్డి, మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, కుంభం చెన్నారెడ్డి, జిల్లా వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన చెస్ టోర్నమెంట్



విజేతలతో ప్రిన్సిపాల్ శ్రీనివాసులు

రామగిరి(నల్లగొండ): నల్లగొండలోని కేంద్రియ విద్యాలయంలో రెండు రోజులపాటు జరిగిన రీజనల్ చెస్ టోర్నమెంట్ శుక్రవారం ముగిసింది. అండర్ 14,17,19 స్థాయిలో బాలబాలికలకు ఈ టోర్నమెంట్ నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జి. శ్రీనివాసులు, జిల్లా చెస్ అసోసియేషన్ చీఫ్ ఆర్బిరేటర్ కె.కరుణాకర్‌రెడ్డి, డిప్యూటీ చీఫ్ ఆర్బిరేటర్ ఎమ్.విశ్వ ప్రసాద్, వి.రవీందర్, ఎమ్.నాగరాజుయాదవ్, శ్రీదేవి, జానకి, ఏ.రవికుమార్, ఉత్కాష్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నకిరేకల్ : నెల్లిబండ గ్రామానికి చెందిన ఆడెపు వెంకన్న ప్రమాదవశాత్తు మృతి చెందాడు. ఆయన మృతదేహాన్ని శుక్రవారం కాంగ్రెస్ నేత దైద రవీందర్ సందర్శించి నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని ఓ దార్చి రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు. ఆడెపు వెంకన్న మృతదేహన్ని శుక్రవారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సందర్శించి నివాళులర్పించారు. ప్రభుత్వపరంగా సహా యం అందేలా చూస్తానని హామీ ఇచ్చారు.

బాధిత కుటుంబానికి చేయూత

కేతేపల్లి: భీమారం గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన ఆటోడ్రైవర్ ఉత్తర్ల సైదులు కుమారుడు గోపిచంద్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న స్థానిక కాంగ్రెస్ నాయకుడు బడుగుల నరేందర్‌యాదవ్ శుక్రవారం 50 కిలోల బియ్యాన్ని బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.

ఆదర్శ పాఠశాలలో నీటి కష్టాలు

- అడుగంటిన బోరు నీరు
- పది రోజులుగా నిలిచిపోయిన నీటి సరఫరా
- అత్యవసరాలకు ఆరు బయటకు వెళ్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు



పాఠశాల ఆవరణలో ఉన్న ట్యాంకర్ నీటితో ప్లేట్లు శుభ్రం చేసుకుంటున్న విద్యార్థులు



నిరుపయోగంగా ఉన్న వాటర్ ప్లాంట్

కేతేపల్లి: మండలంలోని కొర్లపహాడ్ గ్రామంలో గల ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో నీటి సమస్యతో విద్యార్థులు, వంట ఏజెన్సీ మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పది రోజుల నుంచి బోరునీటి సరఫరా నిలిచిపోవడంతో విద్యార్థులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ప్రభుత్వం కొర్లపహాడ్ శివారులో పదేళ్ల క్రితం రూ.3 కోట్ల వ్యయంతో ఆదర్శ పాఠశాలకు పక్కా భవనాన్ని నిర్మించింది. భవనం నిర్మాణ సమయంలోనే పాఠశాల ఆవరణలో నాలుగైదు చోట్ల బోర్లు వేసినప్పటికీ నీరు పడలేదు. దీంతో పాఠశాలకు అర కిలోమీటర్ దూరంలో అధికారులు బోరు వేయించి అక్కడి నుంచి పైప్‌లైన్ ద్వారా పాఠశాలకు నీటిని సరఫరా చేస్తున్నారు. గత ఏడాది నెలకొన్న తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా బోరులో నీరు అడుగంటింది. దీంతో పది రోజులుగా పాఠశాలకు నీటి సరఫరా నిలిచి పోయింది.

ఇతర అవసరాలకు ఇబ్బందే..

ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో 6వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు 400 మందికి పైగా విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. వీరిలో ఇంటర్మీడియట్ చదువుతున్న 100 మంది బాలికలకు హాస్టల్ సౌకర్యం ఉంది. అయితే పది రోజులుగా పాఠశాలకు, హాస్టల్‌కు నీటి సరఫరా నిలిచిపోవడంతో తాగునీటి సంగతి దేవుడెరుగు కనీసం ఇతర అవసరాలకు కూడా నీరు లేకపోవడంతో విద్యార్థుల బాధలు వర్ణనాతీతంగా మారాయి. పాఠశాలలో మూత్రశాలలు, మరుగుదొడ్లకు నీటి సరఫరా లేకపోవడంతో అవి ఉపయోగించేందుకు వీల్లేకుండా పోయింది. ఈ పాఠశాల గ్రామానికి దూరంగా వ్యవసాయ భూముల పక్కన ఉంది. దగ్గరలో ఎలాంటి నివాస గృహాలు లేవు. ఆయా అవసరాలకు పురుష ఉపాధ్యాయులు, బాలురు ఆరు బయటకు వెళ్తున్నారు. ఇక బాలికలు, మహిళా ఉపాధ్యాయులు ఇంటికి వెళ్లేంత వరకు ఓపిక పట్టాల్సిందే.

మిషన్ భగీరథ నీరే దిక్కు..

పాఠశాలలో నీటి కొరత ఏర్పడడంతో కనీస అవసరాల కోసం తాత్కాలికంగా మిషన్ భగీరథ నీటిని అందిస్తున్నారు. అయితే ఈ నీటిని నిల్వ చేసేందుకు పాఠశాలలో ట్యాంకులు అందుబాటులో లేవు. పదేళ్ల క్రితం నిర్మించిన ట్యాంకులు శిథిలావస్థకు చేరుకోవడంతోపాటు నల్లాలు విరిగిపోవడంతో వాటిలో నీటిని నిల్వ చేసే పరిస్థితి లేదు. దీంతో గ్రామ పంచాయతీ ట్యాంకర్‌లో మిషన్ భగీరథ నీటిని నింపి పాఠశాల ఆవరణలో ఉంచుతున్నారు. మధ్యాహ్న భోజనం వంట చేసేందుకు, విద్యార్థులు ప్లేట్లు, చేతులు కడిగేందుకు ఈ నీటిని వినియోగిస్తున్నారు. ఇక విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు అందించేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం పాఠశాలలో తాగునీటి శుద్ధి మిషన్ ఏర్పాటు చేసింది. దీని నిర్వహణ ఎవరూ పట్టించుకోకపోవడంతో నీటిని పంపిణీ చేసే పైపులు విరిగిపోయాయి. నీటిని నిల్వ చేసే ట్యాంకు శిథిలావస్థకు చేరడంతో ప్లాంటు నిరుపయోగంగా మారింది. పాఠశాలకు నీటి సరఫరా నిలిచిపోవడంతో చాలా మంది విద్యార్థులు గైర్హాజవుతున్నట్లు తెలిసింది. వందలాది మంది విద్యార్థులు ఉన్న ఆదర్శ పాఠశాలలో పది రోజుల నుంచి నీటి సమస్య నెలకొన్నప్పటికీ అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

నీటి సమస్య పరిష్కరించాలి



“ పాఠశాలకు పది రోజుల నుంచి నీటి సరఫరా నిలిచిపోయింది. ఇంటి వద్ద నుండే సీసాల్లో తాగు నీటిని తెచ్చుకుని దాహం తీర్చుకుంటున్నాం. ఇతర అవసరాలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. శాశ్వత ప్రాతిపదికన నీటి సమస్యను పరిష్కరించాలి.

–శివాని, విద్యార్థిని

అధికారులకు తెలియజేశాం



“ పాఠశాలలో నీటి కొరత ఉన్న విషయం వాస్తవమే. సమస్యను పరిష్కరించాలని ప్రజావాణిలో అధికారులకు దరఖాస్తు అందజేశాం. ప్రస్తుతం ట్యాంకర్‌లో మిషన్ భగీరథ నీటిని నింపి కనీస అవసరాలకు వినియోగిస్తున్నాం. బోరు నీరు వచ్చే వరకు మిషన్ భగీరథ నీటిని నిల్వ చేసేందుకు ట్యాంకు నిర్మాణానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి.

–బి.సవిత, పాఠశాల, ప్రిన్సిపాల్

రేషన్ బియ్యం కొనుగోలు చేస్తే కేసులు



నల్లగొండ: రేషన్ దుకాణం తనిఖీ చేస్తున్న సివిల్ సప్లయ్ అధికారులు

చిట్యాల : రేషన్ బియ్యం కొనుగోలు చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని అదనపు కలెక్టర్ శ్రీనివాస్ హెచ్చరించారు. శుక్రవారం చిట్యాల మున్సిపల్ కేంద్రంలోని చౌక ధరల దుకాణాలను ఆయన తనిఖీ చేశారు. అదేవిధంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు పలు గ్రామాల్లో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ లబ్ధిదారుల వద్ద రేషన్ డీలర్లు బియ్యం కొనుగోలు చేస్తే లైసెన్స్ రద్దు చేస్తామని, వినియోగదారులు బియ్యం అమ్మితే కార్డు తొలగిస్తామని హెచ్చరించారు. ఆయన వెంట జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి వెంకటేశ్వర్లు ఉన్నారు.

నల్లగొండ: జిల్లా కేంద్రంలోని పలు రేషన్ దుకాణాలను శుక్రవారం పౌర సరఫరాల అధికారులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడైనా రేషన్ దుకాణదారులు రేషన్ బియ్యం కొంటే వారి లైసెన్స్ రద్దు చేస్తామని, క్రిమినల్ కేసులు పెడతామని హెచ్చరించారు. కార్డుదారులు బియ్యం అమ్మితే వారి కార్డులు రద్దు చేస్తామన్నారు. ఆయన వెంట పౌర సరఫరాల మేనేజర్ నాగేశ్వర్ రావు ఉన్నారు.

ప్రతిఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి



నల్లగొండ టూటౌన్ : మొక్క నాటుతున్న మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి



కట్టంగూర్ : మొక్క నాటుతున్న ఎంపీడీఓ జ్ఞానప్రకాశ్‌రావు

నల్లగొండ టూటౌన్ : పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతిఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నల్లగొండ పట్టణంలోని ఎస్ఎల్‌బీసీలో వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించి మొక్కలు నాటారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ మొక్కలు నాటి వదిలేయకుండా వాటిని పెద్ద చేసే బాధ్యత కూడా తీసుకుంటే భవిష్యత్ తరాలకు కాలుష్యం లేని వాతావరణం అందించవచ్చన్నారు. ఇంటి ఆవరణతోపాటు స్థలం ఉన్న చోట మొక్కలు నాటాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, మున్సిపల్ డీఈ వెంకన్న, కౌన్సిలర్లు కర్నాటి కరుణాకర్‌రెడ్డి, ఇంతియాజ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శంకర్, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలి

కట్టంగూర్ : నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని ఎంపీడీఓ పి.జ్ఞానప్రకాశ్‌రావు అన్నారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్‌నగర్‌లో గల గంగదేవమ్మ గుడి ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. మండలంలోని 22 గ్రామ పంచాయతీల్లో 52,140 మొక్కలు నాటేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. మొక్కలు నాటే కార్యక్రమంలో క్షేత్ర స్థాయిలో గ్రామపంచాయతీ కార్యదర్శులు ప్రధాన భూమిక పోషించాలి సూచించారు. పంచాయతీ కార్యదర్శి వడ్లకొండ అశోక్, ఏపీఓ కడియం రాంమోహన్, టీఏ భూషన్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు వెళ్లిన ఫుట్‌బాల్ క్రీడాకారిణులు

నల్లగొండ టూటౌన్ : రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లాకు చెందిన క్రీడాకారులు సత్తా చాటి విజయం సాధించాలని ఉమ్మడి జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బొమ్మపాల గిరిబాబు అన్నారు. మహబూబ్‌నగర్‌లో ఈ నెల 14 నుంచి జరుగనున్న రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో పాల్గొనడానికి శుక్రవారం బాలికల జట్టు బయలుదేరి వెళ్లింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఏడాది రాష్ట్రస్థాయి పోటీల్లో రెండో స్థానంలో నిలిచారని, ఈ సారి మొదటి స్థానంలో నిలవాలని ఆకాంక్షించారు.

ఫీజులను నియంత్రించాలి



వినతి పత్రం అందజేస్తున్న శివకుమార్

నల్లగొండ: జిల్లాలో ఇంటర్ కళాశాలల ఫీజులను నియంత్రించాలని కోరుతూ ఎస్సీ,ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కట్టెల శివకుమార్ శుక్రవారం డీఐఈఓ దస్రూనాయక్‌కు వినతి పత్రం అందజేశారు. దరఖాస్తుల పేరిట ఇంటర్ ప్రైవేటు కాలేజీలు రూ.1500 వసూలు చేయడం దారుణమన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ఫీజుల కంటే అధికంగా వసూలు చేస్తున్నారని వివరించారు. వినతి పత్రం అందజేసిన వారిలో అల్లంపల్లి కొండన్న, కమల నరేష్, కిశోర్, సురేందర్, ప్రవీణ్, శ్రీనులు ఉన్నారు.

సమస్య పరిష్కరించాలని..

కనగల్: మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో సర్వర్ రాక రిజిస్ట్రేషన్ చేసుకునే రైతులు ఇబ్బందులు పడుతున్నారని బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి దాసరి వెంకన్న శుక్రవారం రెవెన్యూ అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్లాట్ బుక్ చేసుకుని నాలుగైదు రోజులు అయినా పడిగాపులు కాయాల్సి వస్తుందన్నారు. కార్యక్రమంలో మాదగోని సైదులు, నరేష్, దొండ శంకరయ్య, నకరకంటి సైదులు, నకరకంటి శ్రీను, వట్టి జానయ్య, వట్టి నగేష్ తదితరులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం



కనగల్ : ఉపాధ్యాయుడు రమేష్‌ను సన్మానిస్తున్న విద్యార్థులు



కట్టంగూర్ : చెర్వు అన్నారంలో ..



మర్రిగూడ : ఉపాధ్యాయులను సన్మానిస్తున్న తోటి ఉపాధ్యాయులు

కనగల్ : మండల పరిధిలోని కురంపల్లి ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు మురారిశెట్టి రమేష్ పదోన్నతిపై నిడమనూర్ మండలంలోని ముప్పారం ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎంగా బదిలీ అయ్యారు. అదేవిధంగా ఇదే పాఠశాలకు చెందిన ఉపాధ్యాయురాలు హైమావతి కూడా పదోన్నతి పొంది బదిలీ అయ్యారు. వీరిని శుక్రవారం పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు సన్మానించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం పెరుమళ్ల లక్ష్మయ్య ఉపాధ్యాయులు కొండేటి పుష్పలత, గోలి విజయ్‌కుమార్, దాసరి యాదగిరిలు పాల్గొన్నారు.

కట్టంగూర్ మండలంలో..

కట్టంగూర్ : ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులు కృషిచేయాలని నల్లగొండ డీఈఓ బొల్లారం భిక్షపతి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదోన్నతులు, బదిలీలపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను హైస్కూల్ నూతన సిబ్బంది ఘనంగా సన్మానించారు. అదేవిధంగా ఉపాధ్యాయులు డీఈఓ భిక్షపతికి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. మండలంలోని పరడ హైస్కూల్ హెచ్‌ఎం ఒరుగంటి శ్రీనివాసు తన సొంత ఖర్చులతో సుమారు రూ.18వేల విలువ చేసే నోట్‌బుక్స్, పరీక్ష ప్యాడ్‌లు, పెన్నులు, పెన్సిల్స్, మధ్యాహ్న భోజన ప్లేట్లను విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం అంబటి అంజయ్య, ఉపాధ్యాయులు రంగరాజు జ్యోతి, కొంక బాలరాజు, పద్మావతి, మేరి సుజాత, పద్మజ, సునిత తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : మండల పరిధిలోని వట్టిపల్లి ప్రాథమిక పాఠశాలలో పనిచేసి పదోన్నతి పొంది బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు కేశవులు, దామోదర్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డిలకు శుక్రవారం ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగయ్య ఆధ్వర్యంలో వీడ్కోలు, సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పాల్వాయి వెంకట్‌రెడ్డి, పల్లవి, స్థానికులు కొంపల్లి నాగరాజు, తుప్పరి రఘు, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలందించాలి



రోగులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

చిట్యాల: ప్రభుత్వ ఆస్పత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్యసేవలను అందించాలని అదనపు కలెక్టర్ టి.పూర్ణచంద్ర ఆదేశించారు. శుక్రవారం చిట్యాల మున్సిపల్ కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. వార్డులను సందర్శించి రోగులతో మాట్లాడారు. ఆస్పత్రిలో అందిస్తున్న వైద్య సేవలపై ఆరా తీశారు. రికార్డులు, మందుల స్టాక్ పరిశీలించారు. రేబిస్ వ్యాక్సిన్ అందుబాటులో ఉంచాలని వైద్యులకు సూచించారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ వీరేందర్, వైద్యాధికారి సయ్యద్ అజార్ అహ్మద్, సత్యానరేష్, సీహెచ్ శ్రీనివాస్, చక్రవర్తి, సూపర్‌వైజర్ నర్సమ్మ ఉన్నారు.

నిధులు మంజూరు చేయాలని వినతి



ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డితో మర్రిగూడ మండల మాజీ ఎంపీటీసీలు

మర్రిగూడ: దామెరభీమనపల్లి గ్రామంలో అంతర్గత సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ ఆ గ్రామ మాజీ ఎంపీటీసీ సిలివేరు విష్ణు శుక్రవారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని హైదరాబాద్‌లో కలిసి వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా దామెరభీమనపల్లి–తానేదారుపల్లి, సరంపేట–శివన్నగూడ బీటీ రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని, జింకల బెడద నుంచి పంటలను కాపాడాలని వినతిలో పేర్కొన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెన్నమనేని రవీందర్‌రావు, మండల అధ్యక్షుడు రాందాసు శ్రీనివాస్, మాజీ ఎంపీపీ గండికోట రాజమణిహరి కృష్ణ, మాజీ జెడ్పీటీసీలు పాశం సురేందర్‌రెడ్డి, మేతరి యాదయ్య, పాక నగేష్, యాదయ్య, బంతిలాల్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎంపీటీసీలకు సన్మానం

పదవీ కాలం పూర్తి చేసుకున్న మర్రిగూడ ఎంపీపీ, జెడ్పీటీసీ, ఆయా గ్రామాల ఎంపీటీసీలను శుక్రవారం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి హైదరాబాద్‌లోని ఆయన నివాస గృహం వద్ద శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాందాసు శ్రీనివాస్, మాజీ ఎంపీపీ గండికోట రాజమణిహరికృష్ణ, మాజీ జెడ్పీటీసీలు పాశం సురేందర్‌రెడ్డి, మేతరి యాదయ్య, వెన్నమనేని శోభారవీందర్‌రావు, సిలివేరు విష్ణు, ఏర్పుల శ్రీశైలం, తుమ్మల వరప్రసాద్, బంతిలాల్ తదితరులు పాల్గొన్నారు.

తక్కువ వడ్డీకే రుణాలు

చిట్యాల: కో ఆపరేటివ్ బ్యాంకు ద్వారా రైతులకు, గృహ నిర్మాణదారులకు తక్కువ వడ్డీకే రుణాలు ఇవ్వనున్నట్లు డీసీసీబీ వైస్ చైర్మన్ ఏసిరెడ్డి దయాకర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం చిట్యాల కో ఆపరేటివ్ (ఎన్‌డీసీసీబీ)బ్యాంకును ఆయన సందర్శించారు. వినియోగదారులకు అందిస్తున్న సేవలను మేనేజర్ కే.అశోక్‌ను అడిగి తెలుసుకున్నారు. ఫిక్స్‌డ్ డిపాజిట్లపై అధిక వడ్డీ ఇస్తున్నట్లు తెలిపారు. ఆయన వెంట అసిస్టెంట్ మేనేజర్ షబానా, నాగరాణి, అశ్విన్, రవిచంద్ర, రాజమల్లయ్య ఉన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

చండూరు : మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన 20 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి చొరవతో మంజూరైన రూ.5 లక్షల 4 వేల విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోరిమి ఓంకారం, కావలి ఆంజనేయులు, సుజావుద్దీన్, పల్లె వెంకన్న, పోలు వెంకట్‌రెడ్డి, గంట సత్తయ్య, బూతరాజ్ ఆంజనేయులు, అబ్బనబోయిన లింగయ్య, సాపిడి రాములు, ఇరిగి రాజు, విష్ణువర్ధన్ రెడ్డి, తులసయ్య తదితరులు పాల్గొన్నారు.

యూనిఫామ్ అందజేత



చిట్యాల: యూనిఫామ్ పంపిణీ చేస్తున్న ఫౌండేషన్ సభ్యులు

చిట్యాల : పిట్టంపల్లి, పేరెపల్లి, బొంగోనిచెర్వు పాఠశాలల, అంగన్‌వాడీ కేంద్రాల విద్యార్థులకు హెటిరో ఫౌండేషన్(హిండిస్ ఫార్మా యాజమాన్యం) వారు శుక్రవారం రెండు జతల యూనిఫామ్, నోటు పుస్తకాలు, జామెట్రీబాక్స్, స్కూల్‌బ్యాగ్‌లు పంపిణీ చేశారు. హెచ్ఆర్ సురేష్‌బాబు, కరుణాకర్, ప్రధానోపాధ్యాయులు కరుణాకర్, సులోచన, ధనలక్ష్మి, ఉపాధ్యాయులు జయంతిమాల, దయాకర్, పాల్గొన్నారు.

కనగల్ : తుర్కపల్లి, కనగల్ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఏపీఎం హరి శుక్రవారం యూనిఫాం పంపిణీ చేశారు. అనంతరం పాఠశాలలో అమ్మ ఆదర్శ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న పనులను పరిశీలించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, పాఠశాలల చైర్మన్లు పాల్గొన్నారు.

● ఆషాఢం గోరింటాకు పండుగ



ఆషాఢమాసం సందర్భంగా శుక్రవారం నల్లగొండ పట్టణంలోని 6వ వార్డులో శాంతినగర్, ప్రియదర్శిని కాలనీ మహిళలు గోరింటాకు పండుగ ఘనంగా నిర్వహించుకున్నారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ కర్నాటి కరుణాకర్‌రెడ్డి, కాలనీ వాసులు జూలకంటి సౌభాగ్య, కర్నాటి సునంద, దేవిరెడ్డి సావిత్రి, మాదిరెడ్డి వసంత, బొప్పిడి సునిత, కుంభం ఇందిర, యశోద, రమ, జ్యోతి, అరుణ, అండాలు, భాగ్యలక్ష్మి, కవిత, సుష్మ, మణెమ్మ, సుగుణమ్మ, గీత తదితరులు పాల్గొన్నారు.

– రామగిరి(నల్లగొండ)





యూటీఎఫ్ సభ్యత్వ నమోదు

కేతేపల్లి: విద్యాశాఖలో పదోన్నతులతో మిగిలిపోయిన ఖాళీలను ప్రభుత్వం వెంటనే భర్తీ చేయాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి యాట మధుసూదన్‌రెడ్డి కోరారు. మండలంలోని పలు గ్రామాల పాఠశాల్లో శుక్రవారం టీఎస్ యూటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సంఘం జిల్లా అడిట్ కమిటీ సభ్యుడు టి.నర్సింహామూర్తి, మండల అధ్యక్ష, కార్యదర్శులు బి.మధు, ఆర్.రఘు, వీరభద్రయ్య, పి.శ్రీనివాస్, పి.రమేస్, కె.నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

చండూరు : పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల సరెండర్ లీవ్‌లు, మెడికల్ రీయింబర్స్‌మెంట్, జీపీఎఫ్ బిల్లులను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి కె.కృష్ణారెడ్డి, మండల అధ్యక్షుడు బి.పురుషోత్తమరాజు డిమాండ్ చేశారు. శుక్రవారం నామాపురం, తేరట్‌పల్లి, వెలమకన్నె, గట్టుప్పల్, అంతంపేట, పాఠశాలల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. గట్టుప్పల హెచ్‌ఎం జె.అమృతాదేవి, యూటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి నాగ దుర్గాప్రసాద్, బి.వెంకటేశ్వర్లు, పార్వతమ్మ, లక్ష్మి, కవిత, సునీత, మంజులత, లింగస్వామి పాల్గొన్నారు.

మూసీ డిస్ట్రిబ్యూటరీల పరిశీలన

కేతేపల్లి: మూసీ కుడి కాల్వ డిస్ట్రిబ్యూటరీలకు యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బొజ్జ చినవెంకులు డిమాండ్ చేశారు. కేతేపల్లి మండలంలోని చీకటిగూడెం శివారులో మూసీ పదో నంబరు డిస్ట్రిబ్యూటరీ కాల్వను పలువురు సీపీఎం నాయకులతో కలసి శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా వెంకులు మాట్లాడుతూ పదో నంబర్ డిస్ట్రిబ్యూటరీ వద్ద పడిన గండిని పూడ్చడంలో అధికారులు నిర్లక్ష్యం వహించడం వల్ల ప్రధాన కాల్వ కట్ట తెగిపోయే ప్రమాదముందన్నారు. పార్టీ మండల కార్యదర్శి సీహెచ్.లూర్దుమారయ్య, ఎల్.రాజు, కోట లింగయ్య, సాదె నాగయ్య, సత్యం పాల్గొన్నారు.



డిస్ట్రిబ్యూటరీ కాల్వను పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు